
సంగ్రామ కల్లోలం వంటి విజయవాడ స్టేషన్ గేటు నుంచి బయటపడి ఒక ఫర్లాంగు వచ్చాక కానీ, శేఖరం మెదడు పనిచేయడం ప్రారంభించలేదు. టాక్సీ కోసం అటూ ఇటూ చూస్తూ పేవ్‌మెంట్ మీద రెండు నిమిషాల పాటు నిలుచున్నాక గుర్తు వచ్చింది—విజయవాడలో టాక్సీ దొరకడం తమాషా కాదనీ, అటువంటి అదృష్టానికి పూర్వజన్మలో చాలా పుణ్యం చేసుకుని ఉండాలనీ. అప్పుడు బుద్ధిమంతుడై పోయి, రిక్షా కోసం చూడసాగాడు.

ఐదు నిమిషాలు గడిచినా ఎటునుంచీ ఒక రిక్షా అయినా రాకపోవడంతో



దయామయుడు. మనం ఇలా కలుసుకోడం చాలా విచిత్రంగా లేదూ?''

'బాధాకరంగా!' అందామనుకుని ఆగిపోయా డతను. ఆమెను బాధించడం కూడా అనవసరమే అనిపించింది.

''పద, బావా, మన ఇంటికి పోదాం.''

శేఖరం ఉలిక్కిపడ్డాడు. ''ఇప్పుడు కాదు. సాయంత్రం వస్తాను.''

''నిజంగా వస్తావా?''

''వస్తా నన్నానుగా?'' కఠినంగా కదలబోయా డతను.

''బా. . .వా! నాకు తెలుసు, నీకు రావాలని లేదు. నువ్వు రావు. తెలుసు.''

''ఎలా?'' సభ్యత కోసం ఆగి మళ్లీ ఆమె ముఖంలోకి చూశాడు.

''కనీసం అడ్రెసయినా అడగలేదు. ఇక నీ మాట లెలా నమ్మేది?''

''సారీ! చెప్పు త్వరగా.''

''నిజంగా రాదలుచుకుంటే . . .'' వానిటీబాగ్‌లోంచి తీసి ఇస్తూ అందామె: ''ఇదిగో, మా వారి విజిటింగ్ కార్డ్.''

అందుకున్నాడు శేఖరం.

''నువ్వు చాలా గొప్పవాడివనీ, మా బోటి సామాన్యుల వద్దకు రావలసిన అవసరం నీకు లేదనీ నాకు తెలుసు. కాని, నువ్వుకూడా అప్పుడప్పుడు దయగా ప్రవర్తించడం మంచిది. నిన్ను చూడాలని ఆత్రతపడేవాళ్లు చాలా మంది ఉన్నారు. ముఖ్యంగా చందల. ఈ సాయంత్రం నువ్వు మా ఇంటికి వస్తే నాతోపాటు చాలామంది సంతోషిస్తారు. ఈ చిన్న నిజం సాయంత్రం వరకూ జ్ఞాపకం పెట్టుకుంటే మంచిది. వస్తావు కదూ. దయచేసి? నీ కోసం నిరీక్షిస్తూ ఉంటా.''

వెళ్లిపోతున్న ఆమె వంక వెర్రివాడిలా చూస్తూ ఉండిపోయాడు శేఖరం. హై హీల్డ్ షూస్, లో కట్ జాకెట్, హై టెక్స్ శారీ, గాగుల్స్, వానిటీ బాగ్. కొన్ని క్షణాలయ్యాక మళ్లీ కదిలాడు. ఈసారతని నడక వేగం పెంచుకుంది. సరాసరి హోటల్ చేరుకున్నాడు.

''మీరు ఇష్టపడతారని క్రీపర్స్ పెంచుతున్నాం.'' మానేజర్ వంకర పెదవులు నవ్వు ఓ కమెర్షియల్ మందహాసాన్ని అసహ్యంగా చిందించి రూమ్ తాళం [illegible]శు.

శేఖరం షవర్‌కింద స్నానం చేశాడు. ఏసీ రెస్టారెంట్‌నుంచి స్పెషల్ టీ తెప్పించుకుని తాగాడు. ఇండియానా సిగరెట్ అంటించాడు. పరిస్థితిలో ఏమీ మార్పు కనిపించలేదు. మెదడింకా విజయవాడ స్టేషన్‌లాగే అసహ్యంగా గోల్‌మాలంగా ఉంది. ఏదో అసౌఖ్యం—తేనెటీగల గుంపు రొదచేస్తూ చుట్టుముట్టి కాటు వేస్తున్నట్లు, ఒంటి నిండా గొంగళి పురుగుల గుంపులు పాకుతున్నట్లు.

లేచి వెళ్లి బలంకొద్దీ బజ్జర్ నొక్కాడు.

బాయ్ పరుగెత్తుకు వచ్చాడు. నలభై సంవత్సరాలు పైబడినా హోటల్ పరిభాషలో వాడి పేరు బాయ్!

''హేవర్డ్స్!'' వంద రూపాయల నోటు విసిరాడు శేఖరం వాడివంక.

''వద్దు, సార్. ఎండ మండిపోతూంది. బీర్ తెస్తాను.''

ఎండకంటె దండిగా మండిపడ్డాడు వాడిమీద. కొంచెం ఆలోచించగలిగితే బాయ్ మాటలలోని ఆప్యాయతకు కరిగి ఉండేవాడేమో కాని, శేఖరం ఎందుకో అసహనంగా ఉన్నాడు.

ఐదు నిమిషాలు తిరగకుండా బాటిలూ, గ్లాసులూ, ఐస్ తెచ్చి టేబిల్‌మీద పెట్టి వెళ్లిపోయాడు బాయ్.

విజయవాడ ఎండ మనుషుల మీద మండిపడుతూంది, కిటికీ అవతల. హోటల్ గదిలో, శేఖరం గొంతుకలో ఐస్ చల్లగా మండుతూంది బ్రాందీతో కలిసి. అతని గొంతుకలో చల్లని మంట. ఆ పానీయంలో వెగటు రుచి.

అద్దం ముందు కూర్చున్నాడు శేఖరం. ప్రతిబింబం జాలి పడుతూంది. అతని పెదవుల మధ్య కాలుతున్న సిగరెట్ పొగల సుడులలో, మెలికలలో మాధవి ఒంటి వంపులు. తదేకంగా ప్రతిబింబాన్ని చూసుకుంటున్నా డతను.

''ఏం కథ?'' సిగరెట్ నుంచి చిట్టచివరి పఫ్ తీసుకుని, పీక మరిమి మూలకు విసిరేసి అడిగాడు.

ప్రతిబింబంలోంచి అంతరాత్మ నవ్వింది.

'మాధవి ఎవ రనుకుంటున్నావు, మిస్టర్? నీ మేనమామ కూతురు మధుర మీనాక్షి ఉండేది, మరిచిపోయావా? డోంట్ వర్రీ! నేను గుర్తు చేస్తాను. నిజాని కదో పెద్ద డొంక. చిక్కుల కథ. అయినా చెపుతాను నీకు కనక.

సర్కస్‌లో ఎలుగుబంటి మోటార్ సైకిల్ తొక్కడం చూశావు కదూ? వెల్. టైట్ పాంట్ బదులు లూజ్ పంచెలో తొక్కే ఎలుగుబంటిని ఊహించుకో. అదే నీ మేనమామ! అతని పేరు . . . గుర్తు లేదు. సింపుల్‌గా అంకుల్ బేర్ అనుకుందాం. అతికినట్లుంది కదూ?

అంకుల్ బేర్ ఏకైక డాటరే మిస్ మంకీ-అంటే మధుర మీనాక్షి! మనుషులకు చిన్నప్పుడే పేర్లు పెట్టడం ఫూలిష్‌నెస్. అందుకే మన సుమతులందరూ బ్రోతల్ హౌస్‌లలో, సుగాత్రులు కుష్ఠురోగపు ఆసుపత్రులలో కనిపిస్తారు. సుగాత్రుల కంఠాలు వినతరం కాదు. వయసు వచ్చాక మనిషినిబట్టి పేరు పెట్టే కల్చరు మన కింత త్వరగా అలవడదులే. అంకుల్ బేర్ డాటర్ అచ్చంగా మిస్ మంకీ!

ఆ మంకీని చూడటానికి రమ్మని తిసేశాడు మీ మామయ్య. వాళ్లూ వీళ్లూ ఇచ్చిన దుప్పట్లన్నీ దిగేసుకుని, మెడలో గంటలు వేలాడేసుకుంటూ తిరిగే గంగిరెద్దు కంటె అన్యాయంగా ఉందనుకున్నావు మిస్ మంకీని చూడగానే ... ఏం?'

''ఊహుఁ. గంగిరెద్దు - గజ్జెల గుర్రం- ఆ కాంబినేషనే మిస్ మంకీ. అలా అనుకున్నాను. ముస్తాబయిన ముసలి రాక్షసిలా ఉంది మంకీ! కొంచెం సెన్సూ, సెన్సిటివ్‌నెస్సూ ఉన్న ఏ మగాడయినా, ఆ అగ్లీయెస్ట్ క్రీచర్ ఆన్ ది ఫేసాఫ్ ఎర్త్‌ని హేట్ చేసి తీరుతాడు. విత్ ఆల్ ది హేట్రెడ్ అండ్ స్ట్రెంగ్త్—చచ్చీ చెడీ బయటపడ్డా నా పద్మవ్యూహంనుంచి.''

'అలసిపోయావు. లెట్ మీ కంటిన్యూ! మిస్ మంకీని మిసెస్ శేఖరంగా చేయాలని అంకుల్ బేర్ సంకల్పం. రక్త సంబంధం అంటూ మీ అమ్మకి కీ ఇవ్వసాగాడు. మీ ఫాదర్ ఇన్నోసెంట్. మనీ—డబ్బాల్ ద వరల్డ్ అండ్ లైఫ్. ద మాడ్ మాడ్ మాడ్ వరల్డ్‌లో ఉండాల్సిన కారెక్టర్. మే బి యువర్ ఫాదర్. ఈ నిజం కథలో అబద్ధాలకీ, మోహమాటాలకీ తావు లేదు. ఐ డోన్ట్ వాన్ట్ టు డిసీవ్ యు అండ్ మీ. నేను నీ సోల్‌ని అంకుల్ బేర్ ది డబుల్ఎడ్జ్‌డ్ వెపన్! నువ్వు ఓ మామిడిపండు తింటూండగా ఎలుగుబంటి వచ్చిందనుకో. ముందు నీ చేతిలో పండుని లాక్కుని తినేస్తుంది. తరవాత నిన్నూ తినేస్తుంది. కనక రెండు లాభాలు. క్లియర్‌గా లేకపోయినా ఇది బేర్ అండ్ మాంగో ఫాక్ట్. అంకుల్ బేర్‌కి డ్రెడ్‌ఫుల్ ఫిగర్, కాస్త పవర్ ఉండేవేమో, ఎంగిలిపళ్లు తెగ పోగేసేవాడు. పళ్లంటే మాంగోస్ కావు. అవి కుళ్లిపోతాయి. పిల్లలను పెట్టే బ్రైబ్స్‌ని పోగేసేవాడు. ప్రజలను పిండి, మనీ కూంబ్‌నీ, మిస్ మంకీనీ బాగా పెంచేవాడు. మిస్ మంకీని నీ మెడకు తగిలించేందుకు గాలం వేశాడు అంకుల్ బేర్. బాల తొడుగు-విన్నావా ఎప్పుడైనా?'

''చిడుము పట్టిన వాడి ఒంటి వెళ్లైశ్వర్యవంతుల పాపాయిల ఒళ్లు బయట పడితే బాగుండదని బంగారుపూత పూస్తారు. అదేగా?''

'ఎస్. అదీ ప్లన్ పదివేలు కాష్,




ఒకావిడ తన పెంపుడు చిలక గురించి పొరుగావిడతో చెబుతూంది...

''చూడు ... ఎడమకాలు పట్టి లాగితే ఇది సావిరహే తవదీనా పాడుతుంది. కుడికాలు లాగితే హిందీ సినిమా పాట పాడుతుంది...''

''అద్భుతం! మహాద్భుతం! మరి రెండు కాళ్లూ లాగితే ...'' అంది పొరుగావిడ.

''బుద్ధిలేదే, పాడుదానా! రెండు కాళ్లూ పట్టుకుని లాగితే నేను క్రింద పడతానని తెలియదూ?'' అని అరిచింది చిలక.

ప్లస్ పల్లెటూరు వంటి పట్నంలో ఓ మోస్తరు ఇల్లూ. . . ఇన్ని ఆఫర్ చేశాడు.'

''మిస్ మంకీని మిసెస్‌గా చేసుకుని జీవితాంతమూ భరించడానికి ఈ ఫీజు చాలా స్వల్పం. అంకుల్ బేర్ మొసలి కన్నీటికి మా అమ్మ కరిగిపోయింది. అతని గోల్డెన్ బెయిట్‌కి నాన్న అపరిమితంగా ఆశపడి పోయాడు. లాంఛనాలు మంచివి వస్తాయని అక్కయ్యలు ఆరాట పడిపోయారు. అయినా, నిలదొక్కుకున్నాను. మనీ మంచిదే. నో డౌట్. కాని, ఆ మంకీ? ముఖ్యంగా బ్యూటీ అంటే పడి చచ్చే మనకి అటువంటి కమిట్‌మెంట్ లైఫ్‌ని ట్రాజెడీ చేసుకోవడమే. తనకి మల్లే నాకు బ్రెయిన్ లేదనుకున్నాడు అంకుల్ బేర్. మంకీ మెడలో మంగళసూత్రం కట్టడం—ఇటీజ్ టూ మచ్ ఫర్ దిస్ మాన్ ఆఫ్ బ్యూటీ, నాకూ, తనకీ మధ్య కల తేడాను తేటతెల్లంగా తెలియజెప్పి, మిస్ మంకీకి మిస్టర్ గోరిల్లాను చూసుకోమన్నాను. అంత త్వరగా వదిలాడా మరి?''

'నో నో. . . కారు కొంటానన్నాడు. ఫారిన్‌కి ప్లెషర్ ట్రిప్ పంపుతానన్నాడు. ఇంకా చాలా అన్నాడు. బట్ ఫర్ మంకీ—అలాగే అనేసేవాడివే. మెదడున్న మనిషివి కనక ట్రాప్ నుంచి బయటపడ్డావు.'

''ఆడది అందంగా లేకపోతే జీవితం ఇన్‌టాలరబుల్. మరో మాట. మనది అపార్థీడ్ పాలసీ. ఐ లైక్ గోల్డెన్ ఎల్లో అండ్ వైట్ కాంప్లెక్షన్. అది దేవతల అంశ. కావాలంటే పిక్చర్స్ చూడు. ఏంజెల్సందరూ ఎల్లో కలర్ లోనూ, డెవిల్సందరూ బ్లాకిష్‌గానూ కనిపిస్తారు. మంకీది డెవిలిష్ కాంప్లెక్షన్. తరవాత. . . ఐ లైక్ ఎడ్యుకేటెడ్. చదువుంటే కల్చరుంటుందని నా బిలీఫ్. నువ్వు అవునన్నా సరే, కాదన్నా సరే. మంకీ ఎడ్యుకేషనల్ క్వాలిఫికేష నేమిటో తెలుసా? ఎలిమెంటరీ. . . అదికూడా పాసవలేక మానేసింది. మరో విషయం. ఆడవాళ్లు మౌనంగా ఉన్నంతసేపే అందంగా ఉంటారు. మిస్ మంకీ మౌత్ పీస్ — మోగుతున్న కారు హారన్‌కి ఆంప్లిఫయర్ తగిలించినట్లే. ఇన్ని కారణాలు మంకీని కాదనడానికి. నా క్వాలిఫికేషన్స్ నీకు తెలుసు. ఎమ్. ఎ. లిటరేచర్. ఆఫీసర్ని. ప్రాస్పెక్టివ్ రైటర్ని. కాబోయే ఓ. హెన్రీని. కనక చేసుకోబోయే ఆడది మనసుకి నచ్చాలి. బ్యూటీ ఉండాలి. కల్చర్, కర్టెసీ, బిహేవియర్, మానర్స్ — అన్నీ ఉండాలి. ఆఫ్‌కోర్స్ రిచ్ అయికూడా ఉండాలి. ఆ మంకీని చేసుకుంటే నా ఇల్లొక జూగా మారిపోదూ? అంకుల్ బేర్ విజిట్ చేశాడనుకో. నలుగురూ విరగబడి చూడరూ నా ఇంటిని? అందుకే వద్దన్నాను మధుర మంకీని.''

'డన్ ఎ గుడ్ థింగ్. కాని, మంకీ ఏడ్చింది నీ దగ్గరి కొచ్చి. . .'

శేఖరం నవ్వాడు. ''మంకీ నన్ను లవ్ చేసిందట. ఐ డోన్ట్ బిలీవ్. మంకీలో లవ్ సీడ్స్‌కి స్కోపుంటుందా? కెనాట్ బి.''

'ఇంతకీ ఈ నాటి మాధవి ఆ నాటి మధురేనా?'

''కావచ్చు. నాజూకు నేర్చుకుని ఉంటుంది. నాగరికత కొన్ని బుట్ట బొమ్మల్ని తయారు చేస్తూంటుంది. మనుషుల చేత వింత వేషాలు వేయిస్తుంది. ఆ గాగుల్సూ, వానిటీ బాగూ—ఆ సరుకంతా ఆ రకమేలే. చూశావా, పేరుకూడా మార్చుకుంది. మాధవిట!'' విరగబడి నవ్వాడు శేఖరం.

ఐసూ, బ్రాందీ కలిసి గొంతులోకి వచ్చాయి. పొలమారింది. ఉక్కిరి బిక్కిరై పోయాడు. గుండెనొప్పి వచ్చింది. ఇమేజ్‌లో పోల్ ఎగిరిపోయింది. కళ్లు బరువెక్కాయి. మంచంమీద వాలి పోయాడు.

* * *

''మెనీ థాంక్స్. . . నువ్వు రావనుకున్నాను.''

స్కై కలర్ ఆర్గండీ శారీమీద ఆరెంజ్‌రంగు సిల్క్ బ్లౌజ్. ఎడమ చేతికి వాచీ. మెడలో లాకెట్‌తో ఒకే ఒక్క ఒంటిపేట గొలుసు. కాళ్లకు కాశ్మీరీ చెప్పులు. కళ్లకి ఈవెనింగ్ గ్లాసెస్. ఇయర్ రింగ్స్. . .

దృష్టి మరల్చుకోలేకపోయాడు శేఖరం. మాధవికూడా బొమ్మలా నిలబడిపోయింది. ఆరడుగుల విగ్రహం, గ్రే కలర్ సూట్‌లో. ప్రజావాహినిలో కొట్టుకుపోయే రకం కాదనీ, తన ప్రత్యేకత తనదనీ తెలియజేస్తున్నట్లు ఆట్టే బిగువుగా లేని పాంట్. అంబాసిడర్ బూట్. మెడకు జుడాయిక్ డైమండ్ డిజైన్ టై. పెదవులమీద చిరునవ్వు. మనిషిలో హుందాతనం.

సన్నని గాలికెరటం వీచి, ఈవెనింగ్ పారిన్ ఉక్కిరి బిక్కిరి చేసేవరకూ కొన్ని నిమిషాలపాటు అలాగే ఉండిపోయి, ఈ లోకంలోకి వచ్చారు.

''ప్లీజ్, కమిన్ . . . ఆ రూమ్‌లో చిన్న గెట్-టు గెదర్ ఏర్పాటు చేశాను. ఏమీ అనుకోవుగా? రిఫ్రెష్‌మెంట్స్ ఆయ్యాక నిన్ను పరిచయం చేస్తాను.'' అతని చేయి పట్టుకుని లీడ్ చేసిం దామె.

అది గది కాదు. డ్రాయింగ్ హాల్. చిన్నచిన్న టేబిల్స్. వాటిముందు కుర్చీలు. అరడజను మందికి పైగా అమ్మాయిలు కూర్చుని ఉన్నా రక్కడ. శాండ్‌విచెస్, డ్రింక్సూ ఎదురు చూస్తున్నాయి టేబిల్స్ మీద.

ఒక టేబిల్‌ముందు మూడు కుర్చీలు. మధ్యకుర్చీలో ఒక్క అమ్మాయి.

''థాంక్స్ చెప్పు, చంచలా. . . శేఖరం వచ్చాడు మరి.'' నవ్వింది మాధవి.



ఏమిటా ఎంత?

ఫొటో— పి. ఎమ్. వీరప్రసాదరావు (గుంటూరు - 2)

చంచలకు అటూ ఇటూ కూర్చున్నారు వాళ్లిద్దరూ.

అంద రమ్మాయిల మధ్య అతను చాలా ప్రత్యేకంగా ఉన్నాడు, మల్లెపూల రాశిలో ఒకే ఒక్క మరువంరెమ్మ మాదిరి.

ఎన్నో కళ్లు చూస్తున్నా యతన్ని. ఆనందించేవి కొన్ని, అభిమానించేవి కొన్ని. ఆరాధించేవి కొన్ని. . .

'మరిచిపోలేని సాయంత్రం' అనుకున్నాడు శేఖరం.

చీకటి పడుతూంది. అందరూ లేచారు—చంచలా, శేఖరమూ తప్ప. అతిథులను సాగనంపడానికి బయటకు వెళ్లింది మాధవి. అక్కడ చంచలా, శేఖరం.

''టచ్ మీ నాట్‌లో లిజీ పాత్ర వండర్‌ఫుల్. ఆ కథ చదివాక మీ గురించి ఎంత ఆలోచించానో! అప్పటి నుంచే మీ పట్ల నాకు ఆరాధన.''

''థాంక్స్. నన్ను చూశాక?'' అందంగా నవ్వా డతను, కావాలని.

''సాధారణంగా రైటర్స్ బాగుండరంటారు. మీరు ఎక్స్‌సెప్షనల్లీ ప్రెటీ!''

''చాలా పొగిడేస్తున్నారు.'' మళ్లీ నవ్వా డతను.

''ప్లీజ్, అలా నవ్వకండి. ఏమిటోలా ఉంది మనసులో. మీ మాటలు బెథోవన్ సంగీతంమల్లే. . .'' ఆమె అతనికి అతి దగ్గరగా వచ్చింది.

''లిజీ పాత్ర నేనే!'' మెల్లగా అందామె.

కొన్ని నిమిషాలు—చీకటిలో. . . వాళ్లిద్దరి నడుమా. . .

“నువ్వు చాలా అందమైనదానివి, చంచలా!”

ఇంకా ఆమె ముఖం అతని గుండెల పైనే ఉంది.

అవతల చీకట్లు చిక్కబడుతున్నాయి.

“దీపం వేసుకోలేదూ?” అంటూ వచ్చింది మాధవి.

అటు వైపు తిరిగి కర్చీఫ్‌తో ఎందుకో బుగ్గలూ, పెదవులూ తుడుచుకుంది చంచల—దీపం వెలిగేలోగానే.

“ఇంక నేను వెళతాను” అంది చంచల.

“కారు రాలేదుగా?” అడిగింది మాధవి.

“ఊళ్లో సమ్మె కదూ? కారు బయటకు తీయవద్దన్నారు డాడీ.”

“మరి ఎలా?”

“ఫరవాలేదు. ఏ మంత దూరమని? నడిచి వెళ్లగలను.”

“చంచలను ఇంటి దగ్గర వరకూ ఆకంపెనీ అవుదామా, శేఖరం?”

కాదనలే దతను. వాళ్ల వెనక తనూ నడవసాగాడు—చిరువెన్నెలలో.

ఆ కళ్లు—అవి చంచలవి కాదుకద? అనుమానం బాధిస్తూందతన్ని. ఆలోచనలలో వాళ్లతోపాటు సరిగ్గా నడవలేక పోయాడు.

ఆ కళ్లు ... చంచల . . . అందం ...

“డిన్నర్‌కి ఏం తీసుకుంటావు, బావా?” ఇంటికి వచ్చాక అడిగింది మాధవి. “నేను చపాతీలు తీసుకుంటాను. నీ కేం కావాలో చెప్పు.”

“నేను వెళతాను” అన్నా డతను.

“ఇంకా నా మీద నీకు జాలి లేదు, బావా!” దీనంగా అంది మాధవి.

“అదేమిటి, మధురా? నీ మీద ఒకరు జాలి పడవలసిన అవసరమేమిటి?”

“నన్ను ఓదార్చాలనీ, మాటలతో మభ్య పెట్టాలనీ ప్రయత్నించకు. అందని ఆకాశపు విలువలు అనంతం. ఇది నాకు తెలిశాక, నువ్వెంత తీయని అబద్ధాలు చెప్పినా నన్ను మోసం చెయ్యలేవు. నా మనసు. . .”

“ఏమిటి, మధురా, నీ ధోరణి? ఇప్పుడు నీ కేం లోటు?”

“మన మనసులూ, వాటిలోని ఆలోచనలూ మనిద్దరికీ తెలుసు. ఇంకా మభ్య పెట్టుకోవడం దేనికి? నీ విక్కడ ఉండాలని లేదు. సరే. దయచేసి డిన్నర్ తీసుకు వెళ్లు. రేపుకూడా నువ్వుంటా వేమో అనీ, వారికి పరిచయం చేద్దామనీ అనుకున్నాను. ప్లీజ్. . . నేను బట్టలు మార్చుకు వస్తాను. ఈలోగా నువ్వొ కొంచెం రిఫ్రెష్ అవు.”

రెండు గదులకీ మధ్య నున్న కిటికీ వద్ద కూర్చున్నా డతను. పక్కనున్న విశాలమైన కిటికీలోంచి ఆకాశం కనిపిస్తూంది. విజయవాడ సగటు జీవితాల మాదిరి హడావిడిగా పరుగులు తీస్తున్నాయి మబ్బుపొరలు. ఆ కదలికలలో, చెదరికలలో అప్పుడప్పుడు అత్యంత సుందరమైన ఆకృతు లేర్పడి అంతలోనే చెదరిపోతున్నాయి. కనిపించని కళాకారు డెవడో మేఘాల పొరలతో బొమ్మలు గీస్తూ ఆటలాడుకుంటున్నట్లుందాకాశం. ఎటొచ్చీ ఆ చిత్రాలు అతి త్వరగా చితికిపోయి చెరిగిపోతున్నాయి. ఈ క్షణంలో సుందరంగా తోచిన చిత్రం మరు క్షణం వికృత మౌతూంది. ఈ క్షణంలో వికృతంగా తోస్తూన్న రూపం మరుక్షణం మహాద్భుతంగా సాక్షాత్కరిస్తూంది. మనిషి ఆలోచనలకు ప్రతిచిత్రంలా ఉంది ఆకాశం. శేఖరం ఇంకా ఆలోచిస్తూనే ఉన్నాడు. ఆ కళ్లు చంచలవి కావూ?

“రా, బావా. అంతా సిద్ధంగానే ఉంది.”

అతను నడిచాడు. టేబిల్‌మీద డిన్నర్ సర్వ్ చేసి ఉంది. బెంగాల్ పాటరీస్‌వాళ్ల ఖరీదైన, అందమైన ప్లేట్లలో నాజూకుగా బ్రెడ్ టోస్ట్స్, సైడ్ డిషెస్, చపాతీలు, ప్లేట్ల పక్కగా స్పూన్సూ, ఫోర్కులూ.

ఆమెవంక చూడకుండా అతను త్వరగా తీసుకుంటున్నాడు. మాధవి తన కోసం వలలు పన్నుతూంది. ఈ క్షణాలలో ఆమె ఎన్నో విధాల తనను ప్రభావితుడిని గావిస్తూంది. ఇంకా ఇక్కడ ఉంటే ఆమెకు లోబడిపోవడం తథ్యం. కాని, మాధవి సౌందర్యం. . .

“చంచల అందమైనదే కదూ?”

“ఊఁ.”

“బి. ఎ. పాసైంది. చాలా డబ్బున్న వాళ్ల అమ్మాయి. నువ్వన్నా, నీ కథలన్నా విపరీతమైన అభిమానం.”

“ఓహో!” తల ఎత్తకుండానే అన్నాడు శేఖరం.

“ఎప్పుడూ నాలుక చివర నుంచే మాట్లాడటం మంచిది కాదు, బావా! అప్పుడప్పుడు మనస్ఫూర్తిగా మాట్లాడుతూ ఉండాలి మనిషి. లేకపోతే మనసు కుళ్లిపోతుంది.” కరుకుగా అంది మాధవి.

తెల్లబోయి చూశాడు శేఖరం.

మాధవి కళ్లకు గ్లాసెస్ లేవు. సాసర్‌తో పాలు తీసుకుంటూం దామె. జుత్తూనూ, చెవులనూ స్కార్ఫ్‌తో కప్పుకుంది — అందంకోసమో, చలినుంచి రక్షణ కోసమో. అంత ముఖంలోనూ ఆమె కళ్లు మాత్రమే కనిపిస్తున్నాయి. వాటిమీద దీపం కాంతి పడుతూంది మెత్తగా.

శేఖరం చేతిలోని ఫోర్క్ జారిపడింది.

కుర్చీలో వెనక్కి వాలిపోయాడు. ఎయిర్‌కండిషన్డ్ రూమ్ చల్లదనానికి గడ్డ కట్టుకు పోతున్నట్లే అనిపించింది.

ఈసారి ఏ ప్రయత్నమూ చేయకుండానే, శేఖరం ఆహ్వానించకుండానే అతని ముందు నిలిచాడు అంతరాత్మ—విరగబడి నవ్వుతూ.

‘యూ ఫూల్!’

శేఖరం ఉలిక్కిపడి చూశాడు.

‘ఏమి టాలోచిస్తున్నావు? అన్వేషణ ముగిసిందనా? అర్థమైందా అసలు విషయం? ఐ పిటీ యువర్ ఇన్నోసెన్స్. అమ్మాయిలూ, రూపాయిలూ కాలం గడుస్తున్నకొద్దీ విలువలు పెంచుకుంటాయి. ఆ నాడు నీ కంటికి రాక్షసిలా తోచిన మధుర ఈ క్షణాలలో నీ కెందుకింత అందంగా కనిపిస్తూందో తెలియడం లేదుకదూ? లెట్ మీ టెల్.

చేజారిన క్షణాల విలువ అనంతం—అవి తిరిగి రావు కనక.

తిరస్కరించిన అమ్మాయిల విలువలు అంతే. అప్పటికీ ఇప్పటికీ ఎక్కువ మార్పు వచ్చినది మధురలో కాదు. నీ మనసులో, నువ్వు చూసే కోణంలో. నిజంగా అందాన్ని అర్థం చేసుకోగలుగుతున్నావు ఇప్పుడే. అప్పుడు మధురను తిరస్కరించి ఇడియట్ వనిపించుకున్నావు. మళ్లీ అలా చెయ్యకు.’

“ఏమిటి నీ ఉద్దేశం?”

‘సింపుల్. మధురకు నీ మీద ఇంకా ఎంతో ప్రేమ మిగిలి ఉంది. ఆమె మారినా, ఆ మనసు మారలేదు.’

“అయితే ఏం చెయ్యమంటావు?”

‘నీ సౌఖ్యం ఆమె కోరుతూంది.



ఒక లాండ్రీ షాప్ యజమానికి — భార్య పుట్టింటికి వెళ్లిన నెల రోజులకి భార్యకి జబ్బుగా ఉందనీ, ‘అర్జెంట్’గా బయలుదేరి రమ్మనీ టెలిగ్రామ్ వచ్చింది మామ దగ్గర నుంచి.

తీరా వచ్చిన వారం రోజులకి వెళ్లాడా భర్త.

“అర్జెంట్‌గా రమ్మంటే ఇంత ఆలస్యమా!” కోపగించుకున్నారు అతని మామగారు.

“ఆలస్య మేం వుంది? మా లెక్క ప్రకారం ‘అర్జెంట్’ అంటే వారం రోజులేగా!” అని తాపీగా అన్నాడు — బట్టలు ‘అర్జెంట్ డెలివరీ’ చేసే ఆ ‘లాండ్రేశ్వరుడు’.

మువ్వేదో అర్థంకాని మనిషివని నీ గురించి మువ్వే ఎగోయిస్టిక్‌గా ఫీలై పోవడం అనవసరం. నీ మెదడులో, హృదయంలో ప్రతి మూలా, ప్రతి కోణమూ మధురకు బాగా తెలుసు. అందుకే ఈ అవకాశం కల్పించింది. దీన్ని వినియోగించుకోకపోతే జీవితాంతమూ మిగిలిపోతావు — ఇడియట్‌గా!'

"ఏమిటి నీ సొద? మాధవికి పెళ్లయిపోయింది."

'రాస్కెల్! నీ దృష్టి చాలా చెడిపోయింది. నేను చెబుతున్నది మాధవిని తీసుకుని లేచిపొమ్మని కాదు. నీ లాంటి మూర్ఖురాలు కాదామె. అందని ఆకాశాన్ని చూసి ఏడ్చుకుంటూ జీవితం నాశనం చేసుకునే అమాయకపు మనిషి కాదు. ఆమె జీవిస్తుంది. జీవితాన్నిస్తుంది. ఆమెను అండరెస్టిమేట్ చేసి మళ్లీ ఫూల్‌వి కాకు.


చంచలను నీ కోణం నుంచి చాలా స్టడీ చేసి ఉంటుంది.

'అందుకే ఆమెనూ నిన్నూ ఏకం చెయ్యాలని తాపత్రయపడుతూంది.'

"నేను నమ్మను."

'నాకు తెలుసు. నీ మెదడు పూర్తిగా చెడిపోయింది. చిన్న నిజం తెలుసుకో— బాగుపడతావు. నీ వంటి మహా మూర్ఖులు ఎలా నిర్వచించినా, ప్రేమ అనేది చాలా పవిత్రమైన భావం. తిరస్కరించబడిన ప్రేమ కసిగా మారిపోతుందని భ్రమపడకు. నిన్ను అపరిమితంగా ప్రేమించింది మాధవి. కనకనే ఈ వేళ నువ్వు ఎంత కృతఘ్నుడివైనా, నీవు సుఖపడాలని పరిపరివిధాల తాపత్రయ పడుతూంది. ఆడవాళ్లందరినీ ఒక్క త్రాసుతోనే తూచడం అవివేకం, జాగ్రత్త! నీ భవిష్యత్తు కోసం శ్రమపడి బంగారు బాట వేస్తున్న మాధవిని ఇప్పుడు కాదన్నావో, ఇక జీవితంలో నీకు మిగిలే దొక్కటే—అందని ఆకాశం. దాన్ని చూస్తూ ఏడుస్తూ కూర్చోవడమే నీ పని. నీకు తెలిసింది చాలా తక్కువ. కలలూ, కథలూ తప్ప—నిజం నీ కేమాత్రమూ తెలియదు.

నా మాట విని, మాధవి చెప్పినట్లు చెయ్యి. లేకపోతే . . .'



బౌద్ధ స్తూపం (సారనాథ్)

ఫోటో— ఎస్. ఎన్. రావ్ (మద్రాసు—28)

భయపెట్టి వెళ్లిపోయాడు అంతరాత్మ.

ఒక్క క్షణం విశ్రాంతి తీసుకుని,

మెల్లగా అన్నాడు శేఖరం: "నేను చంచల విషయంలో నువ్వు తీసుకుంటున్న శ్రమకి మాట్లాడుదాం. ఏం?" తృప్తిగా
ను ప్రేమిస్తున్నాను, మాధవీ! నా హృదయపూర్వక ధన్యవాదాలు..." చూసింది మాధవి. శేఖరం కళ్లు
మనస్ఫూర్తిగానే చెపుతున్నాను. ఈ "కంగ్రాట్స్! రేపు పెళ్లి అన్నీ మూసుకునే బ్రెడ్ తింటున్నాడు. ★